## సులభమైన సరళమైన వాడుక భాషలో

# మా ప్రచురణలు

| | | | |
|---|---|---|---|
| 1. | ఖురఆన్ 30 భాగాలు (తెలుగు) | - | రూ. 300/- |
| 2. | ఖురఆన్ 30 భాగాలు (ఉర్దూ) | - | రూ. 300/- |
| 3. | ఖురఆన్ 30 భాగాలు (ఇంగ్లీషు) | - | రూ. 400/- |
| 4. | ఇస్లామీ దుఆలు | - | రూ. 15/- |
| 5. | మస్నూన్ నమాజ్ | - | రూ. 10/- |
| 6. | యస్సరనల్ ఖురఆన్ | - | రూ. 15/- |
| 7. | తహరీకె అహ్లెహదీస్ (ఉర్దూ) | - | రూ. 10/- |
| 8. | అహ్లెహదీస్ ఉద్యమం (తెలుగు) | - | రూ. 10/- |

**Contact Address :-**

**FIKRE AKHIRATH**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. Phone : 94407 24403

**A.S. PRINTERS,** Chatta Bazar, Hyd. Ph : 66808860

"صَلُّوا كَمَا رَأَيْتُمُونِي أُصَلِّي" (رواہ البخاری)

నన్ను మీరు ఎలా నమాజ్ చేస్తూ ఉండగా చూసారో మీరూ అలాగే నమాజ్ ఆచరించండి (బుఖారీ)

# మస్నూన్ నమాజ్

## ప్రవక్త (స) సాంప్రదాయ పద్ధతిలో నమాజ్

Reg. No. 2164

సంకలనం : మౌలానా ముఖ్తార్ అహ్మద్ నద్వీ,
అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ
9866752878

**అధ్యక్షులు**
ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

**ప్రకాశకులు**

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008. A.P. Phone : 94407 24403

# తొలిపలుకు

అద్దారుస్సలఫియ్యహ్ నుండి ప్రచురించబడిన ఈ పుస్తకం సలాతున్నబీ యొక్క సంక్షిప్తరూపం. ఇది ముస్లిమ్ విద్యార్థి, విద్యార్థినీలను, ముస్లిములను దృష్టిలో ఉంచుకొని వ్రాయబడింది. నమాజుకు సంబంధించిన ముఖ్య అంశాలను పేర్కొనడం జరిగింది. ఇంకా పాఠకుల కొరకు సలభతరం చేయబడింది.

ఇందులో నమాజుకు సంబంధించిన ముఖ్య విషయాలను, దుఆలను చేర్చటం జరిగింది. అంతేకాక ప్రతి విషయాన్ని ఖుర్ఆన్ మరియు ప్రామాణిక హదీసుల ద్వారా నిరూపించడం జరిగింది. ఈ విధంగా ప్రవక్త (స) నమాజు పద్ధతి యొక్క ప్రామాణిక స్వరూపం ముందుంచబడింది.

అల్లాహ్ (త) రచయిత యొక్క ఈ ధార్మిక ప్రయత్నాన్ని స్వీకరించుగాక! ఇంకా ముస్లిములందరిని ప్రవక్త సాంప్రదాయానికి అనుగుణంగా నమాజు చేసే భాగ్యాన్ని ప్రసాదించుగాక! ఆమీన్.

ఇట్లు

ప్రకాశకులు

అబ్దుస్సలామ్ ఉమ్రీ

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | తొలిపలుకు | 1 |
| 2. | విషయ సూచిక | 2 |
| 3. | నమాజ్ ప్రాముఖ్యత | 4 |
| 4. | ఇస్లామ్ ప్రధాన విధులు | 6 |
| 5. | నమాజు | 6 |
| 6. | నమాజులోని రకాతుల సంఖ్య | 7 |
| 7. | వుజూపద్ధతి | 7 |
| 8. | వుజూ తర్వాత దుఆ | 8 |
| 9. | వుజూను భంగపరిచే విషయాలు | 9 |
| 10. | సాక్సులపై మసహ్ | 9 |
| 11. | తయమ్ముమ్ | 9 |
| 12. | అజాన్, అజాన్ వచనాలు | 10 |
| 13. | తక్‌బీర్‌లోని బేసివచనాలు | 11 |
| 14. | అజాన్‌కు సమాధానం | 12 |
| 15. | అజాన్ తర్వాత దుఆ | 12 |
| 16. | దరూద్ షరీఫ్ | 12 |
| 17. | మస్జిద్‌లోపలికి ప్రవేశించేటప్పుడు పఠించే దుఆ. | 14 |
| 18. | మస్జిద్ నుండి బయటకు వస్తున్నప్పుడు పఠించే దుఆ. | 14 |
| 19. | మస్నూన్ నమాజ్ పద్ధతి. | 15 |
| 20. | దుఆయె ఇస్తిఫ్తాహ్ | 15 |
| 21. | సూరహ్ ఫాతిహా | 16 |
| 22. | సూరహ్ ఇఖ్లాస్ | 17 |


మస్నూన్ నమాజ్


| | | |
|---|---|---|
| 23. | రుకూ | 18 |
| 24. | రుకూలోని దుఆలు | 18 |
| 25. | ఖౌమహ్‌లోని దుఆలు | 18 |
| 26. | సజ్దా | 19 |
| 27. | సజ్దాలోని దుఆలు | 20 |
| 28. | జల్సాలోని దుఆ | 20 |
| 29. | తషహ్హుద్ | 21 |
| 30. | చివరి ఖఅదహ్ | 21 |
| 31. | దరూద్ షరీఫ్ | 22 |
| 32. | దరూద్ తరువాతి దుఆలు | 22 |
| 33. | సలామ్ తరువాతి దుఆలు, స్మరణలు | 24 |
| 34. | ఆయతుల్ కుర్సీ | 26 |
| 35. | విత్ర్ నమాజు | 27 |
| 36. | దుఆయె ఖునూత్ | 27 |
| 37. | విత్ర్ నమాజ్ తర్వాత దుఆ | 28 |
| 38. | ఖునూతె నాజిలహ్ | 28 |
| 39. | నమాజ్‌లోని ముఖ్య విషయాలు | 29 |
| 40. | జుమా నమాజు | 30 |
| 41. | పండుగ (ఈదైన్)ల నమాజు | 30 |
| 42. | పండుగల తక్‌బీర్లు | 30 |
| 43. | జనాజా నమాజు | 31 |
| 44. | జనాజా నమాజు పద్ధతి, దుఆలు | 31 |

# నమాజుప్రాముఖ్యత

సూరయె దహ్ర్‌లో తీర్పు దినం గురించి పేర్కొనబడింది. అందులో తీర్పు దినం రానున్నదని, ఆరోజు కొందరు స్వర్గంలోనికి మరికొందరు నరకంలోనికి ప్రవేశిస్తారని అల్లాహ్ (త) సెలవిచ్చాడు. ధర్మాన్ని అవలంభించడంలో బుద్ధీజ్ఞానాలను ఉపయోగించి ఆచరించేవారు స్వర్గంలోనికి ప్రవేశిస్తారని. పూర్వీకుల మూఢాచారాలను, పండితులను గుడ్డిగా అనుసరిస్తూ ధర్మవ్యతిరేక పద్ధతులను అవలంభించేవారూ, దైవానికి సాటి కల్పించేవారూ ధర్మంలోని కల్పితాలను అనుసరించేవారూ నరకంలోనికి ప్రవేశిస్తారనీ అల్లాహ్ (త) స్పష్టపరిచాడు.

తీర్పుదినంనాడు కొందరు నరకద్వారంవద్ద నిలబడి "అయ్యో మేము బుద్ధీజ్ఞానాలను ఉపయోగించి ధర్మా ధర్మాలలో విచక్షణ పాటించి, ధర్మాన్ని పాటించి ఉంటే ఈనాడు నరకం లోనికి ప్రవేశించే వారమేకాదు "అని విచారిస్తారు. తఖ్లీద్ అంధానుసరణ ఇస్లామ్‌లో ఎంత మాత్రం ధర్మ సమ్మతం కాదు. తాతముత్తాతలను, పండితులను ధర్మానికి వ్యతిరేకంగా అనుసరించడం ఎంత మాత్రం ధర్మసమ్మతం కాదు. ఎందుకంటే అన్నీ మతాలలోనూ పండితులు ఉంటారు. క్రైస్తవ పండితులు ఈసా (అ)ను దేవుని (అల్లాహ్) కుమారుడు కుక ఆయన్ని ఆరాధించాలని అంటారు. అదేవిధంగా హిందువుల పండితులు విగ్రహాలు దేవుళ్ళు, కనుక విగ్రహారాధన చేయాలి అని అంటారు. అదేవిధంగా ముస్లిమ్‌లలో సమాధి పూజ చేసే పండితులు సమాధులకు సజ్దా చేయమని ఆదేశిస్తారు. మరి ఈ పండితులను అనుసరిస్తూ ఈసా(అ)ను పూజించడం, విగ్రహారాధన చేయడం, సమాధులను పూజించడం ధర్మమా? ఎంత మాత్రం కాదు. ఒకవేళ ఇలా చేస్తే ఆవ్యక్తి నరకంలోనికి త్రోసివేయబడతాడు.

అల్లాహ్ మనిషికి బుద్ధీజ్ఞానాలను ప్రసాదించాడు ఖుర్ఆన్ హదీసుల రూపంలో ఒక జీవిత నియమావళిని నిర్ణయించాడు. ప్రతి మనిషి బుద్ధిని ఉపయోగించి, పండితల అభిప్రాయాలు ఖుర్ఆన్ హదీసులకు అనుగుణంగా ఉన్నాయా, లేవా?





పండితులు చెబుతున్నది సత్యమా అసత్యమా? అని పరిశీలించాలి. పండితుల అభిప్రాయాలు, ఉపదేశాలు ఖుర్ఆన్ హదీసుల ప్రకారం ఉంటే వాటిని అనుసరించాలి. లేకుంటే తిరస్కరించాలి. నమాజ్ విషయాన్నే తీసుకోండి. మనం నమాజ్ ఎలా చేయాలి? ప్రామాణిక గ్రంథమైన బుఖారీలోని ఒక హదీసులో ఇలా ఉంది.

"صَلُّوا كَمَا رَأَيْتُمُونِي أُصَلِّيْ" (رواه البخاری)

**సల్లూ కమా రఅయ్‌తుమూనీ ఉసల్లీ.**

నేను నమాజ్ చేస్తూ ఉండగా చూసినట్లు గానే మీరూ నమాజ్ చేయండి.

ఈ పుస్తకంలో దైవప్రవక్త (స) నమాజ్ విధానం వివరించ బడింది. దైవప్రవక్త (స) రఫయిదైన్ చేసే వారు. ఈవిషయం బుఖారీ, ముస్లిమ్, అబూదావూద్, నసాయి, తిర్మిజీ మొదలైన హదీసు గ్రంథాలలో నిరూపించబడిఉంది. ఇవన్నీ ప్రామాణిక హదీసులే. మరి మీరు దైవప్రవక్త (స) విధానాన్ని అనుసరించరా? ప్రామాణిక హదీసుల ద్వారా నిరూపించబడినా రఫయిదైన్ చెయ్యరా? అదే విధంగా నమాజ్‌లో దైవప్రవక్త (స) ఆమీన్ అని మస్జిదెనబవీ ప్రతిధ్వనించేలా బిగ్గరగా పలికేవారు, దీన్ని కూడా ప్రామాణిక హదీసులద్వారా నిరూపించడం జరిగింది. మరి మీరు ఆమీన్ బిగ్గరగా పలికి దైవ ప్రవక్త సాంప్రదాయం ప్రకారం ఆచరించరా?

అల్లాహ్ మనకు బుద్ధిని ఇవ్వకుండా ఉండి, పండితులకు మాత్రమే బుద్ధి వివేకాలను ఇచ్చి ఉంటే తఖ్లీద్ (అంధానుసరణ) ధర్మసమ్మతం అయి ఉండేది. అల్లాహ్! మాకు బుద్ధిని ఇచ్చి ఉండలేదు, పండితులకు మాత్రమే ఇచ్చి ఉన్నావు. గనుక మేము ధర్మాధర్మాలను పరికించలేము. కాబట్టి మేము పండితుల్ని అనుసరించాము. అని మనం అల్లాహ్‌కు చెప్పుకోగలిగేవాళ్ళం.

అల్లాహ్ (త) ప్రతి మనిషికి బుద్ధి జ్ఞానాలను ప్రసాదించాడు. ప్రతివ్యక్తి ధర్మం ఏదో అధర్మం ఏదో తెలుసుకోగలడు. కనుక ప్రతి మనిషి తన ఆచరణకు తానే బాధ్యుడు. సరైన ఆచరణకు ప్రతి ఫలం లభిస్తుంది. తప్పుడు ఆచరణకు శిక్షించటం జరుగుతుంది.

అల్లాహ్ (త) మనందరికీ సద్బుద్ధిని ప్రసాదించుగాక ! ఆమీన్

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

## ఇస్లామ్ ప్రధాన విధులు

ఇస్లామ్ ఐదు ధర్మాలపై ఆధారపడి ఉంది :-

1. కలిమయె షహాదత్ (సాక్ష్యవచనం)

اَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَ اَشْهَدُ

اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

అష్హదు అల్లాయిలాహ ఇల్లల్లాహ్

వఅష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వరసూలుహూ

అల్లాహ్ తప్ప ఆరాధ్యులు ఎవరూ లేరని నేను సాక్ష్యమిస్తున్నాను.

మరియు నిస్సందేహంగా ముహమ్మద్ (స) అల్లాహ్ దాసులు మరియు

ఆయన ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను.

2. రాత్రింబవళ్ళలో ఐదు పూటలు నమాజ్ తప్పనిసరిగా ఆచరించాలి.

3. జకాత్ చెల్లించాలి.

4. రమజాన్ మాసంలో ఉపవాసాలు తప్పని సరిగా పాటించాలి.

5. స్తోమత ఉన్నవారు తప్పని సరిగా హజ్ యాత్ర చేయాలి. (ముస్లిమ్)

## నమాజ్

★ రాత్రింబవళ్ళలో ఐదుపూటలు నమాజ్ చేయటం తప్పనిసరి విధి.

★ జొహర్, అస్ర్, మగ్రిబ్, ఇషా, ఫజ్ర్.

★ జొహర్ మరియు అస్ర్ పగటి నమాజులు, మగ్రిబ్, ఇషా రాత్రి నమాజులు

★ ఫజ్ర్ మాత్రమే తెల్లవారు జామున చదివే నమాజ్.





## నమాజ్‌లోని రకాతుల సంఖ్య

1. ఫజ్ర్ నమాజ్ :- రెండు రకాతులు సున్నత్, రెండు రకాతులు ఫర్జ్ (విధి).

2. జొహర్ నమాజు :- నాలుగు రకాతులు సున్నత్, నాలుగు రకాతులు ఫర్జ్, రెండు రకాతులు సున్నత్.

3. అస్ర్ నమాజు :- నాలుగు రకాతులు ఫర్జ్ (విధి).

4. మగ్రిబ్ నమాజు :- మూడు రకాతులు ఫర్జ్, రెండు రకాతులు సున్నత్

5. ఇషా నమాజు :- నాలుగు రకాతులు ఫర్జ్, రెండు రకాతులు సున్నత్, ఒకటి లేక మూడు రకాతులు విత్ర్.

రాత్రింబవళ్ళలో ఫర్జ్ నమాజుల సంఖ్య పదిహేడు రకాతులు, సున్నత్ రకాతులు 10 లేక 12 రకాతులు, విత్ర్ ఒకటి లేక మూడు రకాతులు.

## వుజూపద్ధతి

1. వుజు లేకుండా నమాజ్ స్వీకరించబడదు. (ముస్లిమ్)

2. వుజూ ప్రారంభంలో తప్పని సరిగా "బిస్మిల్లాహ్" పఠించాలి. (అబూదావూద్)

3. బిస్మిల్లాహ్ పఠించిన తరువాత రెండు చేతులనూ మణికట్ల వరకు మూడు సార్లు కడుక్కోవాలి. ఆతరువాత అరచేతిలో నీళ్ళు తీసుకొని అందులో సగం నీటితో పుక్కిలించాలి. మిగతా సగం నీటిని ముక్కు లోనికి ఎక్కించి శుభ్రపరచాలి. (బుఖారీ, ముస్లిమ్)

4. ముక్కును ఎడమ చేత్తో శుభ్రపరచాలి ఈ విధంగా మూడు సార్లు చేయాలి. (నసాయి)

5. తర్వాత మూడు సార్లు ముఖం పూర్తిగా కడగాలి. ముఖం కడిగినపుడు నీళ్ళు తీసుకొని గడ్డాన్ని తడిచేత్తో తుడుచుకోవాలి. (అబూదావూద్)

6. ఆతరువాత కుడి చేయిని మోచేతివరకు మూడు సార్లు కడగాలి అదేవిధంగా ఎడమ చేయిని కూడా మోచేతి వరకు మూడు సార్లు కడగాలి. (బుఖారీ, ముస్లిమ్)
చేతివ్రేళ్ళ మధ్య ఖిలాల్ చేయాలి. (అబూదావూద్)

7. ఒకవేళ ఉంగరం తొడుక్కుని ఉంటే దాన్ని అటూఇటూ కదపాలి. (బైహఖీ)

8. తర్వాత తలకు మసహ్ చేయాలి. అంటే రెండు చేతులూ తడిపి తల ముందు భాగం నుండి నిమురుతూ వెనుకభాగం చివరి వరకు తీసుకువెళ్ళి మళ్ళీ ప్రారంభించిన చోటికి తీసుకురావాలి. (బుఖారీ, ముస్లిమ్)

9. ఆతర్వాతచెవులకు మసహ్ చేయాలి. అంటేచేతులను తడిపి చూపుడు వేలితో చెవిలోపలి భాగాన్ని, బొటనవేలితో చెవి వెనుక భాగాన్ని శుభ్రపరచాలి. (ఇబ్నెమాజ, నసాయి)

10. చెవుల మసహ్ కోసం ప్రత్యేకంగా నీరు తీసుకోవాలి. (బైహఖీ)

11. తర్వాత కుడికాలు, ఎడమకాలు చీలమండల వరకు మూడు సార్లు కడగాలి. (బుఖారీ, ముస్లిమ్)

12. కాళ్ళవ్రేళ్ళ మధ్య నీరు ప్రవేశించినట్లు జాగ్రత్త పడాలి. (తిర్మిజీ)

వుజూలో మెడపై మసహ్ చేయటం అనేది లేనే లేదు.

## వుజూ తర్వాత దుఆ

వుజూ తర్వాత ఈ దుఆ పఠించాలి :-

اَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ

وَاَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ (مسلم)

అష్హదు అల్లాయిలాహ ఇల్లల్లాహు వహ్దహూ లాషరీకలహూ
వఅష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వరసూలుహూ.

అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ ఆరాధ్యులు కారని, ఆయన ఒక్కడేనని, ఆయనకు భాగస్వాము లేవ్వరూ లేరని నేను సాక్ష్యం పలుకుతున్నాను. మరియు ముహమ్మద్ (స) ఆయన దాసుడు, మరియు ఆయన ప్రవక్త అని కూడా నేను సాక్ష్యం పలుకుతున్నాను. (ముస్లిమ్, అహ్మద్, అబూదావూద్)

దీని తర్వాత ఈ దుఆ కూడా పఠించాలి :-

اَللّٰهُمَّ اجْعَلْنِيْ مِنَ التَّوَّابِيْنَ

وَاجْعَلْنِيْ مِنَ الْمُتَطَهِّرِيْنَ - (ترمذی)





అల్లాహుమ్మజ్అల్నీ మినత్తవ్వాబీన వజ్అల్నీ మినల్ ముతతహ్హిరీన్

ఓ అల్లాహ్! నన్ను పశ్చాత్తాపం చెందేవానిగా, పరిశుద్ధతను పాటించే వానిగా తీర్చిదిద్దు. (ముస్లిమ్, తిర్మిజి, అహ్మద్)

## వుజూను భంగపరిచే విషయాలు

1. గాఢంగా నిద్రపోవటం వల్ల. (అబూదావూద్)
2. అపాన వాయువు వెలువడటం వల్ల. (బుఖారీ, ముస్లిమ్)
3. మత్తులేక స్పృహకోల్పోవటం వల్ల. (తిర్మిజీ, అబూదావూద్)
4. అపరిశుద్ధస్థితి వల్ల. (అన్నిసా - 43)
5. మలమూత్ర విసర్జన వల్ల. (బుఖారీ ముస్లిమ్)
6. సంభోగం వల్ల. (అన్నిసా - 43)
7. ఇస్తిహాజా (అపరిమిత రక్త స్రావం). (బుఖారీ)

## సాక్సులపై మసహ్

స్థానికులు ఒకపగలు ఒక రాత్రి, ప్రయాణీకులు మూడు పగలు మరియు మూడు రాత్రుల వరకు తమ సాక్సులపై మసహ్ చేయవచ్చును. (ముస్లిమ్)

<u>మసహ్ :-</u> అంటే రెండు చేతులను నీటితో తడిపి రెండు కాళ్ళ పాదాల వ్రేళ దగ్గరి నుండి చీలమండల వరకు తుడవాలి. మసహ్ పాదాలపై చేయాలిక్రింద కాదు. (అబూదావూద్)

## తయమ్ముమ్

ఒకవేళ అనివార్యకారణాల వల్ల నీళ్ళు లభించకపోయినా, లేదా నీటిని ఉపయోగించటం వల్ల వ్యాధి అధికమౌతుందేమోనన్న భయం ఉన్నప్పుడు తహారత్ (పరిశుద్ధత) సంకల్పంతో శుభ్రమైన మట్టిని ఉపయోగించటాన్ని తయమ్ముమ్ అంటారు. దాని విధానం ఏమిటంటే తయమ్ముమ్ సంకల్పంతో "బిస్మిల్లాహ్" అని పఠించి రెండు అరచేతులను పరిశుభ్రమైన మట్టిపై కొట్టి వాటిని ఊది ముఖంపై మరియు రెండు చేతులపై తుడుచుకోవాలి. (బుఖారీ, ముస్లిమ్)

# అజాన్

ప్రవక్త(స) అజాన్ వచనాలను రెండు సార్లు పలకమని, అయితే ప్రారంభంలో "అల్లాహు అక్బరో' నాలుగు సార్లు పలకమని, ఇఖామత్ వచనాలు ఒకసారి పలకమని, ప్రారంభంలో మరియు చివర్లో అల్లాహు అక్బర్ రెండు సార్లు పలకమని మరియు ఖద్ఖామతిస్సలాహ్ రెండు సార్లు పలకమని బిలాల్(ర)ను ఉపదేశించారు. (బుఖారీ, ముస్లిమ్)

అజాన్‌లోని సాంప్రదాయ వచనాలు :-

اَللهُ اَكْبَرُ اَللهُ اَكْبَرُ   اَللهُ اَكْبَرُ اَللهُ اَكْبَرُ

اَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللهُ اَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللهُ

اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللهِ اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللهِ

حَيَّ عَلَى الصَّلٰوةِ   حَيَّ عَلَى الصَّلٰوةِ

حَيَّ عَلَى الْفَلَاحِ   حَيَّ عَلَى الْفَلَاحِ

اَللهُ اَكْبَرُ   اَللهُ اَكْبَرُ

لَا اِلٰهَ اِلَّا اللهُ

అల్లాహు అక్‌బర్, అల్లాహు అక్‌బర్, అల్లాహు అక్‌బర్, అల్లాహు అక్బర్,
అష్హదు అల్లాయిలాహ ఇల్లల్లాహ్, అష్హదు అల్లాయిలాహాఇల్లల్లాహ్,
అష్హదుఅన్నముహమ్మదరసూలుల్లాహ్,
అష్హదుఅన్నముహమ్మదరసూలుల్లాహ్,
హయ్యా అలస్సలాహ్, హయ్యా అలస్సలాహ్,
హయ్యా అలల్ ఫలాహ్, హయ్యా అలల్ ఫలాహ్,
అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లాయిలాహ ఇల్లల్లాహ్.





అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, అల్లాహ్ అందరికంటే గొప్పవాడు అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని నేను సాక్ష్యం ఇస్తున్నాను, అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని నేను సాక్ష్యం ఇస్తున్నాను, ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను, ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను, నమాజ్ కోసం రండి, నమాజ్ కోసం రండి, సాఫల్యం వైపుకు రండి, సాఫల్యం వైపుకు రండి, అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, అల్లాహ్తప్ప ఆరాధ్యులెవరూలేరు.

ఫజ్ర్ నమాజుకు ఇచ్చే అజాన్‌లో ఈ రెండు వచనాలను కూడా పలకాలి.

اَلصَّلٰوةُ خَيْرٌ مِّنَ النَّوْمِ   اَلصَّلٰوةُ خَيْرٌ مِّنَ النَّوْمِ

అస్సలాతు ఖైరుమ్మినన్నౌమ్   అస్సలాతు ఖైరుమ్మినన్నౌమ్
నమాజ్ నిద్రకంటే మేలైనది  నమాజ్ నిద్రకంటే మేలైనది. (అబూదావూద్)

## తక్‌బీర్ బేసి వచనాలు.

اَللهُ اَكْبَرُ اَللهُ اَكْبَرُ، اَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللهُ،
اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللهِ، حَيَّ عَلَى الصَّلٰوةِ،
حَيَّ عَلَى الْفَلَاحِ، قَدْ قَامَتِ الصَّلٰوةُ، قَدْ قَامَتِ
الصَّلٰوةُ، اَللهُ اَكْبَرُ اَللهُ اَكْبَرُ لَا اِلٰهَ اِلَّا اللهُ۔
(بخاری ومسلم)

అల్లాహు అక్‌బర్, అల్లాహు అక్‌బర్,
అష్హదు అల్లాయిలాహాఇల్లల్లాహ్, అష్హదుఅన్నముహమ్మదరసూలుల్లాహ్,
హయ్యా అలస్సలాహ్, హయ్యా అలల్‌ఫలాహ్, ఖద్ఖామతిస్సలాహ్,
ఖద్ఖామతిస్సలాహ్, అల్లాహు అక్బర్ అల్లాహుఅక్బర్, లాయిలాహ ఇల్లల్లాహ్.
(బుఖారీ, ముస్లిమ్).

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) కాలంలో అజాన్ వచనాలు రెండు సార్లు, తక్బీర్ ఒకసారి పలకబడేవి. అయితే ఖద్‌ఖామతిస్సలాహ్ మాత్రం రెండు సార్లు పలకబడేది. (అబూదావూద్, నసాయి)

అజాన్ ఇస్తున్నప్పుడు రెండు చూపుడు వ్రేళ్ళను చెవుల్లో పెట్టు కోవాలి. హయ్యా అలస్సలాహ్ అని పలికినపుడు కుడివైపు, హయ్యా అలల్‌ఫలాహ్ అని పలికినపుడు ఎడమవైపు మెడను త్రిప్పాలి. అయితే శరీరాన్ని మాత్రం త్రిప్పకూడదు. (ఫత్‌హుల్ బారీ 2/115)

## అజాన్ సమాధానం

ముఅజ్జిన్ ఎలా పలికితే అలాగే పలకాలి. అయితే హయ్యాఅలస్సలాహ్, హయ్యా అలల్ ఫలాహ్ అన్నప్పుడు మాత్రం లాహౌల వలాఖువ్వత ఇల్లా బిల్లాహ్ అని పలకాలి. (ముస్లిమ్)

## అజాన్ తరువాత దుఆ

ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు:- ముఅజ్జిన్‌శబ్దం విని అతను ఎలా పలుకుతున్నాడో అలాగే పలకండి, అజాన్ పూర్తయిన తర్వాత నాపై దరూద్ పఠించండి. నాపై ఒకసారి దరూద్ పఠించిన వారిపై అల్లాహ్ (త) పదిసార్లు కారుణ్యం అవతరింప జేస్తాడు. (ముస్లిమ్)

## దరూద్

اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلٰى اِبْرَاهِيْمَ
وَعَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ
اَللّٰهُمَّ بَارِكْ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلٰى اِبْرَاهِيْمَ وَ
عَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ

అల్లాహుమ్మ సల్లిఅలాముహమ్మదిన్ వ అలా ఆలిముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రహీమ ఇన్నక హమీదుమ్మజీద్.





అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్‌త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్.

ఓ అల్లాహ్! ఇబ్రాహీమ్ (అ) పై, ఆయన బంధువులపై కారుణ్యం కురిపించినట్లు ముహమ్మద్ (స) పై, ఆయన బంధువులపై కారుణ్యం కురిపించు, నిస్సందేహంగా నీవే స్తుతింపదగినవాడవు.

ఓ అల్లాహ్! ఇబ్రాహీమ్ (అ) పై, ఆయన బంధువులపై శుభాలను కురిపించినట్లు ముహమ్మద్ (స) పై, ఆయన బంధువులపై శుభాలను కురిపించు, నిస్సందేహంగా నీవే స్తుతింపదగినవాడవు. (బుఖారీ).

**దరూద్ తర్వాత ఈ రెండు దుఆలు పఠించాలి :-**

1.

اَللّٰهُمَّ رَبَّ هٰذِهِ الدَّعْوَةِ التَّامَّةِ وَالصَّلٰوةِ
الْقَائِمَةِ اٰتِ مُحَمَّدًا الْوَسِيْلَةَ وَالْفَضِيْلَةَ
وَابْعَثْهُ مَقَامًا مَّحْمُوْدَا الَّذِيْ وَعَدْتَّهُ (بخاری)

అల్లాహుమ్మ రబ్బహాజిహిద్దావతిత్తామ్మతి వస్సలాతిల్ ఖాయిమతి ఆతి ముహమ్మదనిల్ వసీలత వల్‌ఫజీలత వబ్‌అస్‌హు మఖామమ్ మహ్‌మూదనిల్లజీ వఅత్తహు.

ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణపిలుపుకు, ప్రారంభం కాబోయె నమాజ్‌కు అధిపతీ! ముహమ్మద్ (స) కు వసీలహ్ దైవ సాన్నిహిత్యాన్నీ, ఘనతను ప్రసాదించు. నీవు ఆయనకు చేసిన వాగ్దానం మఖామె మహ్‌మూద్ కు ఆయన్ని వారసున్ని చెయ్యి. (బుఖారీ, ముస్లిమ్)

ఈ దుఆ పఠించే వ్యక్తికి తీర్పు దినంనాడు ప్రవక్త (స) సిఫారసు లభిస్తుంది.

2. اَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ
وَاَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
رَضِيْتُ بِاللّٰهِ رَبًّا وَّ بِمُحَمَّدٍ رَّسُوْلًا وَّ بِالْاِسْلَامِ دِيْنًا
(مسلم)

అష్హదు– అల్లాయిలాహ– ఇల్లల్లాహు వహ్దహు– లాషరీకలహు

వఅష్హదు– అన్న ముహమ్మదన్ – అబ్దుహు – వరసూలుహు

రజీతు – బిల్లాహి – రబ్బన్ – వబిముహమ్మదిన్ రసూలన్ –

వ బిల్ ఇస్లామి దీనన్.

అల్లా్హ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరని, ఆయన ఒక్కడేనని, ఆయనకు ఎవరూ సాటిలేరని నేను సాక్ష్యం ఇస్తున్నాను. ముహమ్మద్ (స) ఆయన దాసులని, ఆయన ప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను.

అల్లా్హను ప్రభువుగా, ముహమ్మద్‌ను ప్రవక్తగా, ఇస్లామ్‌ను ధర్మంగా స్వీకరించాను. (ముస్లిమ్)

ఈ మూడు దుఆలను పఠించటం చాలా ఉత్తమం.

## మస్జిద్‌లో ప్రవేశించినపుడు పఠించే దుఆ

మస్జిద్‌లో తన కుడికాలు పెట్టి ఈ దుఆ పఠించాలి :-

اَللّٰهُمَّ افْتَحْ لِىْ اَبْوَابَ رَحْمَتِكَ

అల్లాహుమ్మఫ్తహ్‌లీ అబ్వాబ రహ్మతిక.

ఓ అల్లా్హ! నాకోసం నీ కారుణ్యద్వారాలు తెరువు. (ముస్లిమ్)

## మస్జిద్ నుండి బయటకు వెళ్ళినప్పుడు పఠించే దుఆ

మస్జిద్ నుండి బయటకు వెళ్ళినప్పుడు ముందు ఎడమకాలు బయటపెట్టి ఈ దుఆ పఠించాలి :-

اَللّٰهُمَّ اِنِّىْ اَسْئَلُكَ مِنْ فَضْلِكَ (مسلم)

అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఫజ్‌లిక

ఓ అల్లా్హ! నేను నీనుండి నీ అనుగ్రహాన్ని కోరుతున్నాను. (ముస్లిమ్)





# మస్నూన్ నమాజ్ పద్ధతి

1. నమాజ్ ప్రారంభించటానికి ముందు ఖిబ్లావైపు తిరిగి నిటారుగా నిలబడాలి. (బుఖారీ)
2. మనసులో నమాజ్ సంకల్పం చేసుకోవాలి. (బుఖారీ, ముస్లిమ్)
3. తన రెండు చేతులను భుజాల వరకు లేదా చెవుల వరకు ఎత్తి అల్లాహు అక్బర్ అని పలకాలి. చేతులను అల్లాహు అక్బర్ అంటూ లేదా అన్న తర్వాత ఎత్తవచ్చును. (బుఖారీ, ముస్లిమ్)
4. కుడి చేతిని ఎడమచేతిపై పెడుతూ రెండు చేతులను రొమ్ము పై కట్టుకోవాలి. (సహీహ్ఇబ్నెఖుజైమ, అబూదావూద్)
5. మనసులో ఈ దుఆ పఠించాలి.

## దుఆయె ఇస్తిఫ్తాహ్

తక్బీరె తహ్రీమ తర్వాత ఖుర్ఆన్ పఠనానికి ముందు ఈ దుఆ పఠించాలి :-

اَللّٰهُمَّ بَاعِدْ بَيْنِيْ وَبَيْنَ خَطَايَاىَ
كَمَا بَاعَدْتَ بَيْنَ الْمَشْرِقِ
وَالْمَغْرِبِ اَللّٰهُمَّ نَقِّنِيْ مِنَ الْخَطَايَا
كَمَا يُنَقَّى الثَّوْبُ الْاَبْيَضُ مِنَ الدَّنَسِ، اَللّٰهُمَّ
اغْسِلْ خَطَايَاىَ بِالْمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ (بخاری ومسلم)

అల్లాహుమ్మ బాయిద్ బైనీ వబైన ఖతాయాయ కమా బాఅత్త బైనల్ మష్‌రిఖి వల్‌మగ్‌రిబి, అల్లాహుమ్మ నఖ్ఖినీ మినల్ ఖతాయా కమా యునఖ్ఖస్సౌబుల్‌అబ్‌యజు మినద్దనస్, అల్లాహుమ్మగ్‌సిల్ ఖతాయాయ బిల్‌మాయి వస్సల్‌జి వల్‌బరద్.

ఓ అల్లా్హ! నాకూ, నా పాపాలకు మధ్య తూర్పు పడమరల మధ్య ఉన్నంత దూరాన్ని సృష్టించు. ఓ అల్లా్హ! తెల్లని వస్త్రాన్ని మురికి నుండి శుభ్రపరచినట్లు నన్ను కూడా పాపాల నుండి పరిశుద్ధపరచు. ఓ అల్లాహ్ ! నా పాపాలను నీటితో, మంచుతో, వడగళ్ళ తో శుభ్ర పరచు. (బుఖారీ, ముస్లిమ్)

లేదా ఈ దుఆ పఠించాలి :-

سُبْحَانَكَ اللّٰهُمَّ وَبِحَمْدِكَ وَتَبَارَكَ اسْمُكَ
وَتَعَالٰى جَدُّكَ وَلَا اِلٰهَ غَيْرُكَ - (ابوداؤد)

సుబ్‌హానకల్లాహుమ్మ వబిహమ్‌దిక వతబారకస్మక

వతఆలాజద్దుక వలా ఇలాహ గైరుక.

ఓ అల్లాహ్! నీవు పరిశుద్ధుడవు. నీ స్తోత్రం అమోఘమైనది. నీ నామం శుభకరమైనది. నీ ప్రభావం ఎంతో గొప్పది. నీ తప్ప ఆరాధ్యు లెవరు లేరు.

اَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيْمِ (అబూదావూద్)

ఆతరువాత అఊజుబిల్లాహిమినష్షైతానిర్రజీమ్

బిస్మిల్లాహిర్రహ్మా నిర్రహీమ్ పఠించాలి.

సూచన :- బిగ్గరగా చదివే నమాజులలో బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్ బిగ్గరగా, నిశ్శబ్దంగా చదివే నమాజులలో నిశ్శబ్దంగా పఠించటం నిరూపించబడింది. ఒక వేళ నమాజులన్నిటిలో మౌనంగా పఠించినా పఠించవచ్చు. (నసాయి)

ప్రతి నమాజ్‌లో బస్మిల్లాహ్ పఠించి సూరహ్ ఫాతిహా పఠించాలి. ఫర్జ్ (విధి) సున్నత్, నఫిల్ లలోని ప్రతి రకాత్‌లోనూ ఇమామ్, ముఖ్తదీ, మున్‌ఫరిద్ అందరూ తప్పని సరిగా సూరహ్ ఫాతిహా పఠించాలి. దీన్ని పఠించనిదే నమాజ్ నెరవేరదు. (బుఖారీ, ముస్లిమ్)

## సూరహ్ ఫాతిహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝١
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۝٢ الرَّحْمٰنِ
الرَّحِيْمِ ۝٣ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۝٤ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۝٥ اِهْدِنَا الصِّرَاطَ
الْمُسْتَقِيْمَ ۝٦ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۝٧





1. అల్‌హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ 2. అర్రహ్‌మానిర్రహీమ్. 3. మాలికి యౌమిద్దీన్ , 4. ఇయ్యాక నాబుదు వ ఇయ్యాక నస్తయీన్., 5. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ్. 6. సిరాతల్లజీన అన్‌అమ్‌త అలైహిమ్ 7. గైరిల్ మగ్‌జూబి అలైహిమ్ వలజ్జాల్లీన్.

సకల స్తోత్రాలు సర్వలోకాలకూ ప్రభువైన అల్లాహ్‌కే చెందుతాయి. ఆయన అనంత కరుణామయుడు అపారకృపాశీలుడు. తీర్పుదినానికి చక్రవర్తి ఆయనే ఓ దేవా! మేము నిన్నే ఆరాధిస్తున్నాము మరియు సహాయం కొరకు నిన్నే అర్థిస్తున్నాము. మాకు సన్మార్గ భాగ్యం ప్రసాదించు. మమ్మల్ని నీవరాలను పొందినవారి నీఆగ్రహానికి గురికాని వారి, మార్గభ్రష్టులుకానివారి మార్గంలో నడిపించు. (బుఖారీ)

బిగ్గరగా చదివే నమాజులో వలజ్జాల్లీన్ అని అన్నపిదప ఇమామ్ మరియు ముఖ్‌తదీలు శబ్దాన్ని సాగదీసి బిగ్గరగా ఆమీన్ అని పలకాలి. (తిర్‌మిజి, అబూదావూద్)

నిశ్శబ్దంగా పఠించే నమాజుల్లోనూ మౌనంగా పలకాలి. ఆతరువాత ఖుర్‌ఆన్ నుండి గుర్తున్న సురాల్లోని ఒక సూరహ్‌గానీ, కొన్ని వాక్యాలుగానీ, జహ్‌రీ నమాజుల్లో బిగ్గరగా, సిర్రీనమాజుల్లో నిశ్శబ్దంగా పఠించాలి. (బుఖారీ)

## సూరహ్ ఇఖ్‌లాస్

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ۝١ اَللّٰهُ الصَّمَدُ ۝٢ لَمْ يَلِدْ ۙ وَلَمْ
يُوْلَدْ ۝٣ وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ۝٤

బిస్మిల్లాహిర్రహ్‌మానిర్రహీమ్

1. ఖుల్ హువల్లాహు అహద్ 2. అల్లాహుస్సమద్ 3. లమ్ యలిద్ వలమ్ యూలద్ 4. వలమ్ యకుల్లహూ కుఫువన్ అహద్

అనంతకరుణామూర్తి, అపార కృపాశీలి అయిన అల్లాహ్ పేరుతో

1. ఇలా పలుకు! ఆ అల్లాహ్ అద్వితీయుడు 2. అల్లాహ్ నిరపేక్షా పరుడు 3. ఆయనకు సంతానం లేదు 4. ఆయన కూడా ఎవరి సంతానమూ కాదు. ఆయనకు సరిసమానులు ఎవరూ లేరు.

# రుకూ

ఖుర్ఆన్ పఠనం తరువాత రుకూ చేయాలి రుకూలో ఈ క్రింది నియమాలను గుర్తుంచుకోవాలి :-

1. రుకూ చేయటానికి ముందు అల్లాహు అక్బర్ అని పలికి రఫెయదైన్ చేయాలి. రెండు చేతులను భుజాలవరకు ఎత్తాలి. (బుఖారీ, ముస్లిమ్)

2. రుకూలో వీపు భూమికి సమాంతరంగా ఉంచాలి. తల, వీపు ఒకే ఎత్తులో ఉండాలి. మరియు రెండు చేతుల అరచేతులు విప్పి మోకాలి చిప్పలపై దృడంగా ఉంచాలి. (బుఖారీ, ముస్లిమ్)

3. చేతుల వ్రేళ్ళను మోకాళ్ళ పై విప్పి ఉంచాలి. (ఇబ్నెఖుజైమా)

4. చేతులు ప్రక్కలకు తగలకుండా వాటిని తిన్నగా ఉంచాలి. మోకాళ్ళను దృడంగా పట్టుకొని ఉండాలి.

## రుకూలోని దుఆలు

1.

سُبْحَانَ رَبِّيَ الْعَظِيْمِ (۱)

సుబ్హాన రబ్బియల్ అజీమ్ (మూడుసార్లు)

మహోన్నతుడైన నా ప్రభువు పరిశుద్ధుడు. (అబూదావూద్)

2.

سُبْحَانَكَ اللّٰهُمَّ رَبَّنَا وَبِحَمْدِكَ اللّٰهُمَّ اغْفِرْلِيْ (۲) (بخاری ومسلم)

సుబ్హానకల్లాహుమ్మ రబ్బనా వబిహమ్దిక అల్లాహుమ్మగ్ఫిర్లీ

ఓ అల్లాహ్! నీవు పరిశుద్ధుడవు. ఓ మాప్రభూ! మేము నిన్నే కొనియాడుతున్నాము. ఓ అల్లాహ్! నన్ను క్షమించు. (బుఖారీ, ముస్లిమ్)

## ఖౌమహ్‌లోని దుఆలు

రుకూ నుండి తల ఎత్తుతూ రఫేఉల్‌యదైన్ చేయాలి. మరియు నిటారుగా నిలబడాలి. ముసల్లీ ఒక వేళ ఇమామ్ అయితే ఇలా అనాలి.





1.

سَمِعَ اللّٰهُ لِمَنْ حَمِدَهٗ

సమిఅల్లాహు లిమన్‌హమిదహ్

తనను స్తుతించినవాని స్తోత్రాన్ని అల్లాహ్ విన్నాడు.

2.

رَبَّنَا وَلَكَ الْحَمْدُ (۲)

రబ్బనా వలకల్ హమ్ద్

ప్రభూ! స్తోత్రాలన్నీ నీకే సొంతం. (బుఖారీ)

ఒకవేళ ముఖ్తదీ అయితే ఇలా అనాలి :-

رَبَّنَا لَكَ الْحَمْدُ حَمْدًا كَثِيْرًا طَيِّبًا مُّبَارَكًا فِيْهِ

రబ్బనా లకల్ హమ్దు హమ్దన్ కసీరన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహ్.

ఓ మాప్రభూ! అపరిమితమైన, పవిత్రమైన శుభకరమైన స్తోత్రం నీకొరకే (బుఖారీ)

ఒకవేళ ఒంటరిగా నమాజ్ చదివితే రెండు దుఆలనూ పఠించాలి :-

# సజ్దా

1. రుకూ నుండి సజ్దాలోనికి వెళ్ళినపుడు భూమిపై ముందు తన రెండు చేతులను ఆతరువాత మోకాళ్ళను ఉంచాలి. (అబూదావూద్)

2. సజ్దాలో ముక్కు, నుదురు మరియు రెండు చేతులను భూమిపై ఆనించాలి. చేతులు ప్రక్కలకు దూరంగా ఉండాలి. (బుఖారీ)

3. రొమ్ము భాగం, కడుపు, తొడలు భూమికి ఎత్తుగా ఉంచాలి. (అబూదావూద్)

సజ్దాలో ఏడు భాగాలు భూమికి తాకడం తప్పనిసరి నుదురు, రెండుచేతులు, రెండు మోకాళ్ళు, రెండు పాదాలు. (బుఖారీ, ముస్లిమ్)

నమాజ్ యొక్క ఈ స్థితి గతులూ, పద్ధతులూ స్త్రీ పురుషులిరువురికీ వర్తిస్తాయి. స్త్రీలకు ప్రత్యేక పద్ధతి అంటూ ఏదీలేదు.

## సజ్దాలోని దుఆలు

1. (١) سُبۡحَانَ رَبِّيَ الۡاَعۡلٰى

సుబ్‌హాన రబ్బియల్ ఆలా

సర్వోన్నతుడైన నాప్రభువు పవిత్రుడు. (తిర్‌మిజి)

2. (٢) سُبۡحٰنَكَ اللّٰهُمَّ رَبَّنَا وَ بِحَمۡدِكَ اللّٰهُمَّ اغۡفِرۡلِيۡ

సుబ్‌హానకల్లాహుమ్మ రబ్బనా వబిహమ్‌దిక అల్లాహుమ్మగ్‌ఫిర్‌లీ

ఓ అల్లాహ్! నీవు పవిత్రుడవు మాప్రభూ! మేము నిన్నే స్తుతిస్తున్నాము. ఓ అల్లాహ్! నన్ను మన్నించు. (బుఖారీ, ముస్లిమ్)

## జల్సలోని దుఆ

మొదటి సజ్దా చేసి తల పైకెత్తి, ఎడమకాలు నేలమీద పరచి దానిమీద కూర్చోవాలి. కుడికాలును నిలిపి ఉంచాలి. కుడి చేయి కుడి తొడమీద, ఎడమ చేయి ఎడమ తొడమీద ఉంచాలి. వేళ్ళు ఖిబ్లావైపు మోకాళ్ళ పై ఉండాలి.

(ముస్లిమ్, అబూదావూద్, నసాయి)

ఆ వెంటనే ఈ దుఆ పఠించాలి :-

اَللّٰهُمَّ اغۡفِرۡلِيۡ وَارۡحَمۡنِيۡ وَعَافِنِيۡ وَاهۡدِنِيۡ وَارۡزُقۡنِيۡ

అల్లాహుమ్మగ్‌ఫిర్‌లీ వర్‌హమ్‌నీ వ ఆఫినీ వహ్‌దినీ వర్‌జుఖ్‌నీ.

ఓ అల్లాహ్! నన్ను క్షమించు, నన్ను కరుణించు, నన్ను క్షేమంగా ఉంచు, నాకు సన్మార్గం ప్రసాదించు, నాకు ఉపాధి అనుగ్రహించు. (బుఖారీ, తిర్‌మిజి)

రెండవ సజ్దాచేసి లేచి, రెండవ లేక నాల్గవ రకాతు కొరకు నిలబడదలచుకుంటే జల్సా ఇస్తిరాహత్ చేయాలి. (బుఖారీ)

జల్సా ఇస్తిరాహత్ తరువాత, రెండవ లేక నాల్గవ రకాతు కొరకు మరియు మొదటి ఖఅదహ్ తరువాత మూడవ రకాతు కొరకు లేచినపుడు ముందు మోకాళ్ళను భూమి నుండి లేపాలి. తరువాత రెండు చేతులను లేపాలి. (బుఖారీ)



## తషహ్హుద్

మొదటి ఖఅదహ్‌లో జల్సా ఇస్తిరాహత్ విధంగానే కూర్చోని ఈ దుఆ పఠించాలి :-

اَلتَّحِيَّاتُ لِلّٰهِ وَالصَّلَوٰتُ وَالطَّيِّبَاتُ اَلسَّلَامُ عَلَيۡكَ
اَيُّهَا النَّبِيُّ وَرَحۡمَةُ اللّٰهِ وَبَرَكَاتُهُ اَلسَّلَامُ عَلَيۡنَا
وَعَلٰى عِبَادِ اللّٰهِ الصَّالِحِيۡنَ ،
اَشۡهَدُ اَنۡ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ
وَاَشۡهَدُ اَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ

అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వరహ్‌మతుల్లాహి వబరకాతుహూ. అస్సలాము అలైనా వఅలా ఇబాదిల్లాహిస్సాలిహీన్.

అష్‌హదు అల్లాయిలాహ ఇల్లల్లాహు, వఅష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహూ వరసూలుహూ.

శుభప్రదమైన దేహపరమైన, ధనపరమైన ఆరాధనలన్నీ అల్లాహ్‌కే చెందుతాయి. ఓ ప్రవక్తా! మీ పై అయన శాంతి, కారుణ్యం, శుభాలు కురియుగాక, మాపై మరియు అయన దాసులైన పుణ్యాత్ములపై శాంతి కురియుగాక.

అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ముహమ్మద్ (స) ఆయన దాసులు మరియు ఆయన ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను. (బుఖారీ)

విధినమాజుల్లోని మూడవ మరియు నాల్గవ రకాతుల్లో కేవలం సూరహ్ ఫాతిహా పఠించాలి. (బుఖారీ, ముస్లిమ్)

## చివరి ఖఅదహ్

చివరి ఖఅదహ్‌లో కూర్చునే పద్ధతి :- కుడిపాదం ఖిబ్లావైపు ఉన్నట్లు నిలిపి ఉంచాలి. ఎడమ కాలును కుడివైపు తీయాలి. ఎడమ పిరుదును నేలపై ఉంచి కూర్చోవాలి. (బుఖారీ) ఈ విధంగా కూర్చోవటాన్ని తవర్రుక్ అంటారు. తషహ్హుద్ తర్వాత దరూద్ షరీఫ్ పఠించాలి.

# దరూద్ షరీఫ్

1. اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلٰى اِبْرَاهِيْمَ
وَعَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ

اَللّٰهُمَّ بَارِكْ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلٰى اِبْرَاهِيْمَ وَ
عَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ

అల్లాహుమ్మ సల్లి అలాముహమ్మదిన్ వఅలా ఆలిముహమ్మదిన్ కమా సల్లైత
అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్.
అల్లాహుమ్మ బారిక్ అలాముహమ్మదిన్ వ అలా ఆలిముహమ్మదిన్ కమా
బారక్త అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్.
ఓ అల్లాహ్! ఇబ్రాహీమ్ (అ) ఆయన బంధువులపై కారుణ్యం
కురిపించినట్లు ముహమ్మద్ (స) పై ఆయున బంధువులపై కారుణ్యం
కురిపించు. నిస్సందేహంగా నీవే స్తుతింపదగినవాడవు.
ఓ అల్లాహ్! ఇబ్రాహీమ్ (అ) పై ఆయున బంధువులపై శుభాలను
కురిపించినట్లు ముహమ్మద్ (స) పై ఆయున బంధువుల పై శుభాలను
కురిపించు. నిస్సందేహంగా నీవే స్తుతింపదగినవాడవు (బుఖారీ, ముస్లిమ్)

## దరూద్ షరీఫ్ తరువాత దుఆలు

2. اَللّٰهُمَّ اِنِّىْ ظَلَمْتُ نَفْسِىْ ظُلْمًا كَثِيْرًا وَّلَا يَغْفِرُ الذُّنُوْبَ
اِلَّا اَنْتَ فَاغْفِرْ لِىْ مَغْفِرَةً مِّنْ عِنْدِكَ وَارْحَمْنِىْ
اِنَّكَ اَنْتَ الْغَفُوْرُ الرَّحِيْمُ

అల్లాహుమ్మ ఇన్నీ జలమ్తు నఫ్సీ జుల్మన్ కసీరన్ వలాయగ్ ఫిరుజ్జునూబ ఇల్లా
అన్త, ఫగ్ఫిర్‌లీ మగ్ఫిరతన్ మిన్ ఇన్‌దిక వర్‌హమ్‌నీ, ఇన్నక అన్తల్ గఫూరు ర్రహీమ్.



మసృూన్ నమాజ్

ఓ అల్లాహ్! నన్ను నేను చాలా అన్యాయం చేసుకున్నాను. నువ్వుతప్ప
పాపాలను మన్నించే వారెవరూ లేరు. నీవు నీ ప్రత్యేక క్షమాగుణంతో నన్ను
క్షమించు నిస్సందేహంగా నీవే మహాక్షమాశీలివి. అత్యంత దయా
మయుడవూను. (బుఖారీ, ముస్లిమ్)

3.
اَللّٰهُمَّ اِنِّىْ اَعُوْذُبِكَ مِنْ عَذَابِ الْقَبْرِ وَاَعُوْذُبِكَ مِنْ فِتْنَةِ الْمَسِيْحِ
الدَّجَّالِ وَ اَعُوْذُبِكَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَفِتْنَةِ الْمَمَاتِ،
اَللّٰهُمَّ اِنِّىْ اَعُوْذُبِكَ مِنَ الْمَاْثَمِ وَمِنَ الْمَغْرَمِ

అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మిన్ అజాబిల్ ఖబ్రి వ అఊజు బిక మిన్ ఫిత్‌నతిల్
మసీహిద్దజ్జాలి, వ అఊజుబిక మిన్ ఫిత్‌నతిల్ మహ్‌యా, వఫిత్‌నతిల్ మమాతి.
అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మినల్ మాసమి వల్ మగ్‌రమి.
ఓ అల్లాహ్! సమాధి శిక్ష నుండి నేను నీ శరణు కోరుతున్నాను. మరియు
మసీహుద్దజ్జాల్ ఉపద్రవం నుండి నేను నీశరణు కోరుతున్నాను మరియు
జీవన్మరణాల ఉపద్రవాల నుండి నేను నీ శరణు కోరుతున్నాను.
ఓ అల్లాహ్! పాపకార్యాల, రుణాల భారం నుండి నేను నీ శరణు
కోరుతున్నాను. (బుఖారీ, ముస్లిమ్)

ఆ తరువాత కుడివైపు తల త్రిప్పుతూ ఇలా పలకాలి :-

اَلسَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللّٰهِ

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహ్
మీపై అల్లాహ్ శాంతి, శుభాలు కురియు గాక! (అబూదావూద్)

ఆ తరువాత ఎడమవైపు తల త్రిప్పుతూ ఇలా పలకాలి :-

اَلسَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللّٰهِ (ابوداود)

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహ్
మీపై అల్లాహ్ శాంతి, శుభాలు కురియు గాక! (అబూదావూద్)

## సలామ్ (నమాజ్ ముగించిన) తర్వాత దుఆలు, స్తోత్రాలు

సలామ్ చేసి నమాజ్ ముగించిన తర్వాత ఇమామ్ మరియు ముఖ్తదీలు బిగ్గరగా అల్లాహు అక్బర్ అని ఒకసారి, అస్తగ్ఫిరుల్లాహ్ అని మూడు సార్లు పలికిన తర్వాత ఈ క్రింది దుఆలు పఠించాలి:- اَللّٰهُمَّ اَنْتَ السَّلَامُ وَمِنْكَ السَّلَامُ

1. تَبَارَكْتَ يَا ذَاالْجَلَالِ وَالْاِكْرَامِ

అల్లాహుమ్మ అన్తస్సలాము వమిన్కస్సలాము తబారక్త
యా జల్‌జలాలి వల్ఇక్రామ్.

ఓ అల్లాహ్! నీవు శాంతి మయుడవు. శాంతి ప్రాప్తమయ్యేది నీ నుండే
ఓ గౌరవ ఘనతలు గల శుభాలమయుడా. (ముస్లిమ్)

2. لَآ اِلٰهَ اِلاَّ اللّٰهُ وَحْدَهُ لَاشَرِيْكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلٰى كُلِّ شَيْئٍ قَدِيْرٌ، اَللّٰهُمَّ لَا مَانِعَ لِمَا اَعْطَيْتَ وَلَا مُعْطِيَ لِمَا مَنَعْتَ وَلَا يَنْفَعُ ذَاالْجَدِّ مِنْكَ الْجَدُّ.

లాయిలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లాషరీక లాహూ లాహుల్ ముల్కు
వలహుల్ హమ్‌దు వహువ అలాకుల్లి షయ్ఇన్ ఖదీర్.

అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవ్వరూ లేరు. ఆయన ఒక్కడే, ఆయనకు భాగస్వాములెవరూ లేరు. సర్వాధికారాలు ఆయనవే. స్తోత్రాలన్నీ ఆయనకే చెందుతాయి. ప్రతి విషయము ఆయన అధీనంలోనే ఉంది.

అల్లాహుమ్మ లామానిఅ లిమా ఆతైత వలా ముఅతియ లిమా
మనాత వలా యన్‌ఫఉ జల్‌జద్ది మిన్‌కల్‌జద్దు.

ఓ అల్లాహ్! నీవు ఇవ్వదలచుకున్న దాన్ని ఎవ్వరూ ఆపలేరు. నీవు ఇవ్వదలచని దాన్ని ఎవ్వరూ ప్రసాదించలేరు. ధనవంతుని ధనం అతన్ని నీ శిక్ష నుండి రక్షించ జాలదు. (బుఖారీ, ముస్లిమ్)

3 رَبِّ اَعِنِّيْ عَلٰى ذِكْرِكَ وَشُكْرِكَ وَحُسْنِ عِبَادَتِكَ
(نسائی)

రబ్బి అయిన్నీ అలా జిక్‌రిక వషుక్‌రిక వహుస్‌ని ఇబాదతిక





నాప్రభూ! నిన్ను స్మరించేందుకు, నీకు కృతజ్ఞుడై ఉండేందుకు, అత్యుత్తమ విధంగా నిన్ను ఆరాధించేందుకు నాకు సహాయపడు. (నసాయి, అబూదావూద్)

4. اَللّٰهُمَّ اِنِّيْ اَعُوْذُبِكَ مِنَ الْجُبْنِ وَاَعُوْذُبِكَ مِنَ الْبُخْلِ وَاَعُوْذُبِكَ مِنْ اَرْذَلِ الْعُمُرِ وَاَعُوْذُبِكَ مِنْ فِتْنَةِ الدُّنْيَا وَعَذَابِ الْقَبْرِ.

అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మినల్ జుబ్‌ని వ అఊజుబిక
మినల్ బుఖ్‌లి. వ అఊజుబిక మిన్ అర్‌జలిల్ ఉమురి.
వ అఊజుబిక మిన్ ఫిత్‌నతిద్దునియా వఅజాబిల్ ఖబ్‌రి.

ఓ అల్లాహ్! పిరికి తనం నుండి నీ శరణు కోరుతున్నాను. మరియు పిసినారి తనం నుండి నీశరణు కోరుతున్నాను. మరియు జీవితంలోని నికృష్ట దశ నుండి నీ శరణు కోరుతున్నాను. మరియు ప్రాపంచిక ఉపద్రవాల నుండి, సమాధియాతన నుండి నీ శరణు కోరుతున్నాను. (బుఖారీ)

| | | | |
|---|---|---|---|
| 5. 33 సార్లు | سُبْحَانَ اللّٰهِ | సుబ్‌హానల్లాహ్ | అల్లాహ్ పవిత్రుడు |
| 33 సార్లు | اَلْحَمْدُ لِلّٰهِ | అల్‌హమ్‌దు లిల్లాహ్ | స్తోత్రాలన్ని అల్లాహ్ కొరకే. |
| 33 సార్లు | اَللّٰهُ اَكْبَرُ | అల్లాహు అక్బర్ | అల్లాహ్‌యే గొప్పవాడు. |

**ఒక సారి**

لَا اِلٰهَ اِلاَّ اللّٰهُ وَحْدَهُ لَاشَرِيْكَ لَهُ لَهُ الْمُلْكُ
وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ

లాయిలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లాషరీక లాహూ లాహుల్ ముల్కు
వలహుల్ హమ్‌దు వహువ అలా కుల్లిషయ్ఇన్ ఖదీర్.

అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవ్వరూ లేరు. ఆయన ఒక్కడే, ఆయనకు భాగస్వాములెవరూ లేరు. సర్వాధికారాలు ఆయనవే. స్తోత్రాలన్నీ ఆయనకే చెందుతాయి. ప్రతి విషయము ఆయన అధీనంలోనే ఉంది. (ముస్లిమ్)

వీటి తర్వాత చివరిలో ఆయతుల్ కుర్సీ పఠించాలి.

## ఆయతుల్‌కుర్‌సీ

اَللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ الْحَيُّ الْقَيُّوْمُ لَا تَاْخُذُهٗ سِنَةٌ وَّلَا نَوْمٌ لَهٗ
مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ مَنْ ذَا الَّذِيْ يَشْفَعُ
عِنْدَهٗٓ اِلَّا بِاِذْنِهٖ يَعْلَمُ مَا بَيْنَ اَيْدِيْهِمْ وَمَا خَلْفَهُمْ وَلَا
يُحِيْطُوْنَ بِشَيْءٍ مِّنْ عِلْمِهٖٓ اِلَّا بِمَا شَآءَ وَسِعَ كُرْسِيُّهُ
السَّمٰوٰتِ وَالْاَرْضَ وَلَا يَئُوْدُهٗ حِفْظُهُمَا وَهُوَ الْعَلِيُّ
الْعَظِيْمُ .

అల్లాహు లా ఇలాహ ఇల్లా హువ అల్ హయ్యుల్ ఖయ్యూమ్. లా తాఖుజుహు సినతున్ వలానౌమ్, లహూ మాఫిస్సమావాతి వమాఫిల్ అర్జ్, మన్‌జల్లజీ యష్ఫఉ ఇన్‌దహూ ఇల్లా బియిజ్‌నిహీ, యాలము మాబైన ఐదీహిమ్ వమాఖల్‌ఫహుమ్ వలాయుహీతూన బిషైయిన్ మిన్ ఇల్మిహీ ఇల్లా బిమాషాఅ వసిఅ కుర్‌సియ్యుహుస్సమావాతి వల్‌అర్‌జి. వలాయఊదుహూ హిఫ్‌జుహుమా. వహువల్ అలియ్యుల్ అజీమ్.

అల్లాహ్, ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. ఆయన సజీవుడు నిత్యుడు ఆయనకు కునుకూ, నిద్రలు రానే రావు, భూమ్యాకాశాలలో ఉన్నవన్ని ఆయనవే, ఆయన సన్నిధిలో ఆయన అజ్ఞలేకుండా సిఫారసు చేయగలవాడెవ్వడు? సృష్టితాల ముందు ఉన్నదీ వారికి గుప్తంగా ఉన్నదీ అయినకు తెలుసు, ఆయన స్వయంగా తెలియ జేయ్యాలని అభిలషిస్తే తప్ప ఆయన జ్ఞాన విశేషాలలోని ఏవిషయమూ వారి గ్రహణ పరిధిలోనికి రాదు. ఆయన సార్వభౌమాధికారం ఆకాశాలనూ, భూమినీ పరివేష్టించి ఉన్నది. వాటి సంరక్షణ ఆయనకు ఎంత మాత్రం అలసట కలిగించదు. ఆయన మాత్రమే సర్వాధికారి, సర్వోత్తముడూను .





## విత్‌ర్ నమాజు

విత్‌ర్ నమాజు ఒక రకాతు లేదా ఒక ఖఅదహ్‌తో మూడు రకాతులు చదవవచ్చును. విత్ర్ రాత్రి చివరి నమాజ్.

## దుఆయె ఖునూత్

విత్‌ర్ చివరి రకాత్‌లో రుకూ తరువాత దుఆయె ఖునూత్ పఠించాలి :-

اَللّٰهُمَّ اهْدِنِيْ فِيْمَنْ هَدَيْتَ وَعَافِنِيْ فِيْمَنْ عَافَيْتَ وَتَوَلَّنِيْ
فِيْمَنْ تَوَلَّيْتَ وَبَارِكْ لِيْ فِيْمَا اَعْطَيْتَ وَقِنِيْ شَرَّ مَا
قَضَيْتَ فَاِنَّكَ تَقْضِيْ وَلَا يُقْضٰى عَلَيْكَ اِنَّهٗ لَا يَذِلُّ مَنْ
وَّالَيْتَ وَلَا يَعِزُّ مَنْ عَادَيْتَ تَبَارَكْتَ رَبَّنَا وَتَعَالَيْتَ
نَسْتَغْفِرُكَ وَنَتُوْبُ اِلَيْكَ.

అల్లాహుమ్మహ్‌దినీ ఫీమన్ హదైత్, వ ఆఫినీ ఫీమన్ ఆఫైత్, వతవల్లనీ ఫీమన్ తవల్లైత్, వబారిక్‌లీ ఫీమా ఆతైత్, వఖినీ షర్ర మాఖజైత్, ఫఇన్నక తఖ్‌జీ వలా యుఖ్‌జా అలైక. వ ఇన్నహూ లాయజిల్లు మవ్వాలైత్, వలాయయిజ్జు మన్ ఆదైత్, తబారక్‌త రబ్బనా వతఆలైత్. వ సల్లల్లాహు అలన్నబీ.

(నసాయి, ఇబ్నె అబీషైబా)

<u>అనువాదం :-</u> ఓ దేవా! నాకు సన్మార్గం చూపించు నన్ను సన్మార్గం పై నడిచే వారిలో చేర్చు. నాకు క్షేమాన్ని ప్రసాదించు. నీవు క్షేమంగా ఉంచిన వారిలో నన్ను చేర్చు. నన్ను నీ మిత్రునిగా చేసుకొని నీ మిత్ర వర్గంలో చేర్చు నీవు నాకు అనుగ్రహించిన వరాలలో శుభాన్ని ప్రసాదించు. నీవు నిర్ణయించిన కీడు నుండి నన్ను కాపాడు. అంతిమ నిర్ణయం నీదే, నీకు వ్యతిరేక నిర్ణయం ఉండదు. నీవు మిత్రునిగా చేసుకున్నవాడు ఎన్నటికీ అవమానం పాలుకాడు నీ శతృత్వానికి గురయిన వాడు ఎన్నటికీ గౌరవం పొందలేడు. ఓ మా ప్రభూ! నీవు శుభాల మయుడవు మరియు మహోన్నతుడవు.

దైవ ప్రవక్త (స) పై అల్లాహ్ శుభాశీస్సులు కురియుగాక!

(తిర్‌మిజి, నసాయి, ఇబ్నె అబీషైబ)

## విత్ర్ నమాజు తర్వాత దుఆ

విత్ర్ నమాజు ముగించిన వెంటనే మూడు సార్లు ఇలా పలకాలి మూడవ సారి మరి కొంత బిగ్గిరగా సాగదీసి పలకాలి :-

سُبْحَانَ الْمَلِكِ الْقُدُّوْسِ

సుబ్‌హానల్ మలికిల్ ఖుద్దూస్

పవిత్రమైన విశ్వసార్వభౌముడు దోషరహితుడు. (అబూదావూద్)

## ఖునూతె నాజిలహ్

యుద్ధం, భయాందోళనలు మరియు శత్రువు ఆధిక్యత మొదలైన విపత్కర సమయాల్లో ~~ఈ~~ దుఆను ఖునూత్‌లో పఠించాలి. దీన్ని ఖునూతె నాజిలహ్ అంటారు.

اَللّٰهُمَّ اغْفِرْلَنَا وَلِلْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنَاتِ وَالْمُسْلِمِيْنَ وَالْمُسْلِمَاتِ
وَاَلِّفْ بَيْنَ قُلُوْبِهِمْ وَاَصْلِحْ ذَاتَ بَيْنِهِمْ وَانْصُرْهُمْ عَلٰى عَدُوِّكَ
وَعَدُوِّهِمْ، اَللّٰهُمَّ الْعَنِ الْكَفَرَةَ الَّذِيْنَ يَصُدُّوْنَ عَنْ سَبِيْلِكَ وَيُكَذِّبُوْنَ
رُسُلَكَ وَيُقَاتِلُوْنَ اَوْلِيَاءَكَ اَللّٰهُمَّ خَالِفْ بَيْنَ كَلِمَتِهِمْ وَزَلْزِلْ
اَقْدَامَهُمْ وَاَنْزِلْ بِهِمْ بَاْسَكَ الَّذِىْ لَا تَرُدُّهُ عَنِ الْقَوْمِ الْمُجْرِمِيْنَ
اَللّٰهُمَّ اِنَّا نَجْعَلُكَ فِىْ نُحُوْرِهِمْ وَنَعُوْذُبِكَ مِنْ شُرُوْرِهِمْ.

అల్లాహుమ్మ గ్ఫిర్‌లనా వలిల్ మూమినీన వల్‌మూమినాత్ వల్ ముస్లిమీన వల్‌ముస్లిమాత్ వ అల్లిఫ్ బైన ఖులూబిహిమ్, వ అస్‌లిహ్ జాత బైనిహిమ్, వన్‌సుర్‌హుమ్ అలా అదువ్వికవ అదువ్విహిమ్. అల్లాహుమ్మల్ అనిల్ కఫరతల్లజీన యసుద్దూన అన్ సబీలిక్. వయుకజ్జిబూన రుసులక వయుఖాతిలూన ఔలియాఅక్. అల్లాహుమ్మ ఖాలిఫ్ బైన కలిమతిహిమ్ వజల్‌జిల్ అఖ్‌దామహుమ్ వఅన్‌జిల్ బిహిమ్ బాసకల్లజీ లాతరుద్దుహూ అనిల్ ఖౌమిల్ ముజ్రిమీన్. అల్లాహుమ్మ ఇన్ని నజ్‌అలుక ఫీనుహూరిహిమ్ వనఊజుబిక మిన్ షురూరిహిమ్.





ఓ అల్లాహ్! మమ్మల్ని, విశ్వాస స్త్రీ పురుషుల్ని, ముస్లిమ్ స్త్రీ పురుషులందరినీ క్షమించు, వారి హృదయాల్లో పరస్పర అభిమానాన్ని పెంపొందింపజేయి. వారి పరస్పర సంబంధాలను చక్కదిద్దు. నీకు, వారికి ఉమ్మడి శత్రువులైన వారికి వ్యతిరేకంగా వారికి సహాయపడు.

ఓ అల్లాహ్! అవిశ్వాసుల్ని నీకారుణ్య ఛాయల నుండి దూరం చెయ్యి వారు నీమార్గం నుండి వారిస్తున్నారు, నీ ప్రవక్తలను ధిక్కరిస్తున్నారు. నీ భక్తులతో యుద్ధం చేస్తున్నారు.

ఓ అల్లాహ్ ! వారి మధ్య విభేదాలు సృష్టించు, వారి పాదాలకు నిలకడ లేకుండా చేయి. నీవు నేరగాళ్ళ జాతి తప్పించుకోని శిక్షను వారిమీద అవతరింపజేయ్యి.

ఓఅల్లాహ్! వారికెదురుగా నిన్ను నిలబెడుతున్నాము. మరియు వారి కీడు నుండి నీ శరణు కోరుతున్నాము.

(హిస్నెహసీన్, బైహఖీ, అబూదావూద్)

## నమాజ్‌లోని ముఖ్య విషయాలు

1. సామూహికంగా చేసే నమాజుకు 27 రెట్లు పుణ్యం అధికంగా లభిస్తుంది. (బుఖారీ, ముస్లిమ్)
2. ఇమామ్‌కి తోడు ఒక్క వ్యక్తి ఉన్నా సాముహిక నమాజు (జమాఅత్) చేయవచ్చును. (బుఖారీ, ముస్లిమ్)
3. పంక్తుల్ని తిన్నగా ఉంచటంవల్ల నమాజ్ పరిపూర్ణమవుతుంది. (బుఖారీ, ముస్లిమ్)
4. పంక్తుల మధ్య ఖాళీ స్థలాన్ని ఉంచరాదు. (అబూదావూద్)
5. ప్రయాణీకులు నాలుగు రకాతుల నమాజును ఖసర్ చేసి రెండు రకాతులు మాత్రమే చదవాలి. (బుఖారీ, ముస్లిమ్)
6. ప్రయాణంలో రెండు నమాజులను ఒకే సమయంలో చదువుకోవచ్చును. (బుఖారీ, ముస్లిమ్)
7. నమాజులో మరచిపోయి ఎక్కువ లేక తక్కువ రకాతులు చదివితే సహూసజ్దా చేయడం ప్రవక్త సాంప్రదాయం. తక్కువ రకాతులు చదివితే వాటిని పూర్తి చేసి సహూసజ్దా చేయాలి. (బుఖారీ)
8. సహూ సజ్దా సలామ్ పలకక ముందు చేయాలి. (బుఖారీ)

# జుమ నమాజు

1. జుమ నమాజు రెండు రకాతులు జుమకు నిర్ణీత సమయం జుహ్‌ర్ సమయం. (బుఖారీ)
2. నగరాలు, గ్రామాలు అన్ని చోట్ల జుమ నమాజు తప్పనిసరి విధి.
3. జుమ ఖుత్బా తప్పనిసరి.
4. శుక్రవారం నాడు ఖుత్బాకి ముందు సాధ్యమైనన్ని సున్నతులు చదవాలి.
5. జుమ నమాజు తర్వాత నాలుగు రకాతులు సున్నత్ చదవాలి. (ముస్లిమ్)
6. అజాన్ తర్వాత ఖుత్బా ఇవ్వబడుతున్నప్పుడు వచ్చిన వ్యక్తి సంక్షిప్తంగా రెండు రకాతులు చదివి కూర్చోవాలి. (బుఖారీ, ముస్లిమ్)

# పండుగ (ఈదైన్)ల నమాజ్

1. పండుగల నమాజు రెండు రకాతులు మాత్రమే. ఇవి సున్నతె ముఅక్కద
2. పండుగల నమాజు ఉదయం సూర్యోదయం అయిన వెంటనే చదవటం ఉత్తమం.
3. పండుగ నమాజుల కొరకు అజాన్, ఇఖామత్‌లు అవసరంలేదు. (ముత్తఫకున్ అలైహి)
4. పండుగ నమాజుల మొదటి రకాతులో తక్‌బీరె తహ్రీమ తరువాత ఏడు అదనపు తక్‌బీర్లు, రెండవ రకాతులో ఖుర్‌ఆన్ పఠనానికి ముందు ఐదు తక్ బీర్లు పలకాలి. (అబూదావూద్)
5. ప్రతి తక్‌బీర్ తోపాటు రఫెయదైన్ చేయటం ధర్మసమ్మతమే.
6. పండుగ నమాజుకు ముందుగాని, తరువాత గానీ సున్నతులుగానీ, నఫిల్‌లుగానీ లేవు. (బుఖారీ, ముస్లిమ్)

# పండుగల తక్‌బీర్లు

ఈద్‌గాహ్‌కు వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు బిగ్గరగా ఈ తక్ బీర్లు పఠిస్తూ ఉండాలి :-

اَللّٰهُ اَكْبَرُ اللّٰهُ اَكْبَرُ

لَا اِلٰـهَ اِلَّا اللّٰهُ وَاللّٰهُ اَكْبَرُ اَللّٰهُ اَكْبَرُ

وَلِلّٰهِ الْحَمْدُ





అల్లాహు అక్‌బర్ అల్లాహు అక్‌బర్,
లాయిలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్‌బర్ అల్లాహు అక్‌బర్,
వలిల్లాహిల్ హమ్‌ద్

అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, అల్లాహ్ అందరికంటే గొప్పవాడు అల్లాహ్ తప్ప ఆరాధ్యు లెవరూ లేరు. అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే. (ఇర్వాఉల్‌గలీల్)

# జనాజా నమాజు

ఇతర నమాజుల్లా జనాజానమాజుకు కూడా పరిశుభ్రత, వుజూ, ఖిబ్లా, మర్మాంగాలను కప్పి ఉంచటం, సంకల్పం మొదలైనవన్ని తప్పనిసరి. జనాజా నమాజులో నాలుగు తక్ బీర్లు పలకాలి. జనాజా నమాజులో కూడా సూరహ్ ఫాతిహా పఠించటం తప్పని సరి. (బుఖారీ).

# జనాజా నమాజ్ పద్ధతి, దుఆలు

1. మొదటి తక్‌బీర్ తర్వాత సూరహ్ ఫాతిహాతోపాటు ఏదైనా మరో సూరహ్ పఠించాలి. (బుఖారీ, నసాయి)
2. రెండవ తక్ బీర్ తరువాత దరూద్ షరీఫ్ పఠించాలి.
3. మూడవ తక్‌బీర్ తర్వాత క్రింది దుఆలను పఠించాలి.

اَللّٰهُمَّ اغْفِرْ لِحَيِّنَا وَمَيِّتِنَا وَشَاهِدِنَا وَغَائِبِنَا

وَصَغِيْرِنَا وَكَبِيْرِنَا وَ ذَكَرِنَا وَاُنْثَانَا اَللّٰهُمَّ مَنْ

اَحْيَيْتَهُ مِنَّا فَاَحْيِهِ عَلَى الْاِسْلَامِ وَمَنْ تَوَفَّيْتَهُ

مِنَّا فَتَوَفَّهُ عَلَى الْاِيْمَانِ اَللّٰهُمَّ لَا تَحْرِمْنَا

اَجْرَهُ وَلَا تَفْتِنَّا بَعْدَهُ ـ

అల్లాహుమ్మగ్ఫిర్ లిహయ్యినా వమయ్యితినా వషాహిదినా వగాయిబినా
వసగీరినా వ కబీరినా వజకరినా వఉన్సానా, అల్లాహుమ్మ మన్
అహ్యయ్తహూ మిన్నా ఫఅహ్యిహీ అలల్ ఇస్లామ్, వమన్
తవప్పయ్తహూ మిన్నా ఫతవప్పహూ అలల్ ఈమాన్.
అల్లాహుమ్మ లాతహ్రిమ్నా అజ్రహూ వలాతఫ్తిన్నా బాదహూ

ఓ అల్లాహ్! మాలో సజీవంగా ఉన్నవారినీ, మరణించినవారిని, ఇక్కడ ఉన్న వారిని, ఇక్కడ లేనివారినీ, చిన్నలను, పెద్దలను, పురుషులను, స్త్రీలను అందరినీ క్షమించు. ఓ అల్లాహ్! మాలో సజీవంగా ఉంచిన వారిని ఇస్లామ్ ధర్మం పైనే ఉంచు, నీవుమరణం ప్రసాదించిన వారిని విశ్వాస స్తితిలోనే మరణాన్ని ప్రసాదించు. ఈ మరణించిన వ్యక్తి పుణ్యానికి మమ్మల్ని దూరం చెయ్యకు, ఇతని తరువాత మమ్మల్ని ఉపద్రవానికి గురిచెయ్యకు.
(అబూదావూద్)

اَللّٰهُمَّ اغْفِرْ لَهُ وَارْحَمْهُ وَعَافِهِ وَاعْفُ عَنْهُ وَاَكْرِمْ نُزُلَهُ
وَوَسِّعْ مَدْخَلَهُ وَاغْسِلْهُ بِالْمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ وَنَقِّهِ مِنَ
الْخَطَايَا كَمَا نَقَّيْتَ الثَّوْبَ الْأَبْيَضَ مِنَ الدَّنَسِ
وَابْدِلْهُ دَارًا خَيْرًا مِّنْ دَارِهِ وَاَهْلًا خَيْرًا مِّنْ اَهْلِهِ
وَزَوْجًا خَيْرًا مِّنْ زَوْجِهِ وَاَدْخِلْهُ الْجَنَّةَ وَاَعِذْهُ مِنْ
عَذَابِ الْقَبْرِ وَعَذَابِ النَّارِ. (مسلم)

అల్లాహుమ్మగ్ ఫిర్లహూ వర్హమ్హు వ ఆఫిహీ వాఫు అన్హు వ అక్రిమ్
నుజులహూ వవస్సి మద్ఖలహూ వగ్సిల్హు బిల్ మాయి వస్సల్జి వల్బరది
వనక్కిహీ మినల్ ఖతాయా కమా నక్కయ్తస్సౌబల్అబ్యజ మినద్దనసి
వఅబ్దిల్హు దారన్ ఖైరమ్ మిన్ దారిహీ వ అహ్లన్ ఖైరన్ మిన్ అహ్లిహీ
వజౌజన్ ఖైరమ్ మిన్ జౌజిహీ వఅద్ ఖిల్ హుల్ జన్నత వ అయిజ్హు మిన్
అజాబిల్ ఖబ్రి వ అజాబిన్నార్. (ముస్లిమ్)





ఓ అల్లాహ్! ఇతన్ని క్షమించు, ఇతని మీద దయచూపు, ఇతన్ని శిక్ష నుండి కాపాడు, ఇతన్ని మన్నించు, ఇతన్ని ఆదరించి గౌరవించు, ఇతని సమాధిని విశాల పరచు, ఇతన్ని నీళ్ళతో, మంచుతో, వడగళ్ళతో తెల్లవస్త్రాన్ని మురికి నుండి శుభ్రపరచినట్లు ఇతన్ని పాపాల నుండి శుభ్రపరచు. ఇతని ఇహలోకపు గృహం కన్నా మంచి గృహాన్ని, ఇహలోకపు కుటుంబం కన్నా ఉత్తమ కుటుంబాన్ని, ఇహలోకపు ఇల్లాలి కన్నా ఉత్తమ ఇల్లాలిని ప్రసాదించు, ఇతన్ని స్వర్గంలోనికి ప్రవేశింపజేయి సమాధి శిక్ష నుండి ఇతన్ని కాపాడు. (ముస్లిమ్)

**4. నాల్గవ తెక్ బీర్ పలికి సలామ్ పలికి ముగించాలి :-**

ఒకవేళ బాలుని జనాజా అయితే మూడవ తక్బీర్ తర్వాత అల్లాహుమ్మగ్ఫిర్ లిహయ్యినా వమయ్యితినా పఠించి ఈదుఆ పఠించాలి.

అల్లాహుమ్మజ్అల్హు లనా సలఫన్ వఫరతన్ వ అజ్రన్ (బుఖారీ)
ఓ అల్లాహ్! ఈ బాలున్ని మాకంటే ముందు పాయేవానికిగా
మాపుణ్యఫలాలకు దోహదకారిగా చెయ్యి. (బుఖారీ)

పురుషుని జనాజా అయితే ఇమామ్ మృతుని తలకు ఎదురుగా నిలబడ్డాలి
ఒకవేళ స్త్రీ జనాజా అయితే మధ్య భాగానికి ఎదురుగా నిలబడాలి.
(అబూదావూద్)

★ ★ ★ ★ ★